ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## బిషప్ తుమ్మబాలకు
# సిఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): సికింద్రాబాద్ సెయింట్ మేరీ స్కూల్‌లో విశ్రాంత ఆర్చ్ బిషప్ తుమ్మబాల పార్థివ దేహానికి సీఎం రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు. సమాజ నిర్మాణంలో తుమ్మబాల ఎనలేని సేవలు అందించారని చెప్పారు. ప్రజలకు శాంతి, మతసామరస్యం, విద్యను అందించారని తెలిపారు. వ్యక్తిగతంగా ఆయన తనకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. 2019 ఎంపీ ఎన్నికల్లో, 2023 శాసనసభ ఎన్నికల్లో తమను మంచి మనసుతో ఆశీర్వదించారని చెప్పారు. వారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందన్నారు. ఆయన మరణం వారి అభిమానులకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని చెప్పారు. వారి సేవలను కొనియాడుతూ.. వారి సందేశ స్ఫూర్తితో ముందుకుసాగాలని తెలిపారు.

సంపుటి: 2 | సంచిక: 51 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శనివారం 1 జూన్ 2024 | ఎడిటర్: కోట్ల చంద్రకాంత్

# వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద మోదీ 45 గంటల 'మహా ధ్యానం'



కన్యాకుమారి, మే 31 (ప్రభాత ఉదయం): తమిళనాడులోని కన్యాకుమారిలో ప్రధాని నరేంద్ర మోదీ 45 గంటల ధ్యానం ప్రారంభమైంది. అభివృద్ధి చెందిన భారతదేశాన్ని స్వామి వివేకానంద కలలుగన్న ప్రదేశంలో ప్రధాని మోదీ ధ్యానం చేస్తున్నారు. ప్రధానమంత్రి ధ్యాన సాధన జూన్ 1 వరకు కొనసాగుతుంది కన్యాకుమారిలోని వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ప్రధాని నరేంద్ర మోదీ ధ్యానం చేస్తున్నారు. ప్రధాని మోదీ ధ్యానం చేస్తున్నట్టుగా కొన్ని చిత్రాలు బయటకు వచ్చాయి. ఇందులో అతను సూర్య భగవానుడికి నీరు సమర్పించి సూర్య నమస్కారం చేశారు. కన్యాకుమారి చేరుకున్న ప్రధాని భగవతి అమ్మన్ ఆలయంలో పూజలు చేశారు. తర్వాత ఫెర్రీలో వివేకానందుడి విగ్రహం వద్దకు చేరుకున్నారు. ధ్యాన మండపంలో అయన వివేకానంద,రామకృష్ణ పరమహంస ముందు చేతులు జోడించారు. అనంతరం ప్రధాని మోదీ ధ్యానంలో కూర్చున్నారు. ఈ చిత్రాలలో ప్రధాని మోదీ కాషాయ వస్త్రాలు ధరించి కనిపించారు. అతని చేతుల్లో రుద్రాక్ష జపమాల కూడా కనిపిస్తుంది. 45 గంటల పాటు మోదీ ధ్యానంలో ఉంటారు. ప్రధాని మోదీ 45 గంటల పాటు లిక్విడ్ డైట్ మాత్రమే తీసుకుంటారు. ఈ సమయంలో కొబ్బరి నీరు, ద్రాక్ష రసం మాత్రమే తీసుకుంటారు. ప్రస్తుతం ప్రధానమంత్రి మౌన నిరాహార దీక్ష చేస్తారు. 2019 లోక్‌సభ ఎన్నికల చివరి దశకు ముందు కూడా ప్రధాని మోదీ ధ్యానంలో పాల్గొన్నారు. 2014లో కేదార్‌నాథ్, శివాజీ ప్రతాప్‌గఢ్‌లను సందర్శించారు. 1892లో స్వామి వివేకానంద ఎక్కడైతే మూడు రోజులపాటు ధ్యానం చేశారో అదే ప్రాంతంలో ఈ రాక్ మెమోరియల్‌ను నిర్మించారు. ఇప్పుడు ప్రధాని మోదీ అక్కడే వివేకానంద విగ్రహం ముందు ధ్యానానికి కూర్చున్నారు. ధ్యానం కోసం వివేకానంద రాక్ మెమోరియల్‌కు వెళ్లే ముందు ప్రధాని మోదీ పూజలు చేశారు. భగవతి అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.



# అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు

### ట్యాంక్‌బండ్, పరేడ్ గ్రౌండ్స్‌లో ముమ్మరంగా పనులు
### నేటి సాయంత్రమే ట్యాంక్‌బండ్‌పై ఫుడ్ కోర్టులు.. ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ట్యాంక్‌బండ్‌తో పాటు సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. జూన్2వ తేదీన రాష్ట్ర దశాబ్ది వేడుకలను వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం, సాయంత్రం ఈ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసులు రిహార్సల్స్ కూడా చేశారు. ముఖ్య అతిథులు, ప్రజాప్రతినిధులు, ఆహ్వానితులకు ప్రత్యేక లాంజ్ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని సీఎస్ శాంతి కుమారి అన్నారు. శుక్రవారం సీఎస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ..జూన్ 1వ తేదీ సాయంత్రం నుంచే ట్యాంక్ బండ్ పై స్టాళ్లను ఏర్పాటు చేస్తామని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. జూన్2న రాత్రి 11 వరకు ఉత్సవాలు కొనసాగుతాయని చెప్పారు. 2వ తేదీ సాయంత్రం ఏడు గంటలకు ట్యాంక్ బండ్ పై వెలుగులు విరజిమ్మే క్రాకర్స్, పటాకులు కాల్చుతారని, కార్నివాల్ ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. ఈ క్రమంలో పరేడ్ గ్రౌండ్ మొత్తం డాగ్ స్క్వాడ్, బాంబ్ స్క్వాడ్‌లతో ముమ్మర తనిఖీలు చేశారు. ఈ వేడుకల ఏర్పాట్లను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, కలెక్టర్ అనుదీప్, పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ఆవిర్భావ వేడుకలకు భారీ ఏర్పాట్లు చేస్తున్నామని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. జూన్2న ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ..మిగతా 2లో



## నేడు చివరిదశ
# లోక్‌సభ ఎన్నికలు
### ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు పోలింగ్



న్యూఢిల్లీ, మే 31 (ప్రభాత ఉదయం): లోక్‌సభ తుదిదశ ఎన్నికలు శనివారం జరుగనున్నాయి. దాదాపు 904 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వారిలో ప్రధాని నరేంద్ర మోడీ కూడా ఉన్నారు. వారణాసి నుంచి ఆయన మూడోసారి పోటీ చేస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతమైన చండీగఢ్ సహా ఏడు రాష్ట్రాల్లో 57 స్థానాలకు ఈ ఏడో దశ ఎన్నికలు జరుగనున్నాయి. ప్రధాని నరేంద్ర మోడీ మూడో సారి వారణాసి నుంచి పోటీ చేస్తున్నారు. పంజాబ్ లోని మొత్తం 13 స్థానాలకు, హిమాచల్ ప్రదేశ్ లో నాలుగు స్థానాలకు, ఉత్తర్ ప్రదేశ్ లోని 13 నియోజకవర్గాలకు, పశ్చిమ బెంగాల్ లోని తొమ్మిది స్థానాలకు, బీహార్ లోని ఎనిమిది స్థానాలకు, ఒడిశాలోని ఆరు స్థానాలకు, ఝార్ఖండ్ లోని మూడు సీట్లకు ఎన్నికలు జరుగనున్నాయి. ఈసారి పోటీలో ఉన్న ప్రముఖులలో కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్, మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీ, లాలూ ప్రసాద్ కూతురు మిసా భారతి, నటి కంగనా రనౌత్ ఉన్నారు. ఓట్ల లెక్కింపు జూన్ 4న జరుగనున్నది. ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం టెలివిజన్ ఛానల్స్, వార్తా సంస్థలు జూన్ 1న సాయంత్రం 6.30 తర్వాత ఎగ్జిట్ పోల్ డేటాను ప్రదర్శించుకోవచ్చు. దీంతో ఇప్పటికే డేటాతో సిద్దంగా ఉన్న పలు సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రదర్శించేందుకు సిద్దంగా ఉన్నాయి.




## నేటి సాయంత్రం 6.30 తరవాతే
# ఎగ్జిట్ పోల్స్
### కీలక ఆదేశాలు జారీ చేసిన ఎన్నికల సంఘం

న్యూఢిల్లీ, మే 31 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా శనివారం వెలువడబోయే ఎగ్జిట్ పోల్స్ అంచనాలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ తరుణంలో శుక్రవారం సాయంత్రం కేంద్ర ఎన్నికల సంఘం కీలక ఆదేశాలు జారీ చేసింది. నేటితో లోక్‌సభ ఎన్నికల చివరిదశ పోలింగ్ ముగియనుంది. దీంతో శనివారం సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ వెలువడాల్సి ఉంది. అయితే.. నిర్ణీత సమయం కంటే ముందు ఫలితాలను ఇవ్వకూడదని ఈసీ తాజాగా ఆదేశాలు విడుదల చేసింది. జూన్ 1వ తేదీ శనివారం సాయంత్రం 6:30 తరువాతే ఎగ్జిట్ పోల్స్ విడుదల చేయాలని తెలిపింది. ప్రజా ప్రాతినిధ్య చట్టం సెక్షన్ 126ఏ(1) ప్రకారం నిబంధనలు పాటించాల్సిందేనని తాజా ఆదేశాల్లో ఈసీ పేర్కొంది. లోక్‌సభ ఎన్నికలతో పాటు ఒడిషా, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలు,అలాగే దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాల్లోని 25 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఉప ఎన్నికలు జరిగాయి. అయితే వీటన్నింటికి ఎగ్జిట్ పోల్స్ ఫలితాలను ఈసీ బ్యాన్ చేసింది. పూర్తి స్థాయిలో అంతటా పోలింగ్ ముగిసిన తర్వాతే వెల్లడించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్లకు మార్చి 28వ తేదీ జారీ చేసిన నోటిఫికేషన్‌లో ఈసీ స్పష్టంగా పేర్కొంది.

# ప్రజ్వల్ రేవణ్ణకు ఆరు రోజుల సిట్ కస్టడీ
### అరెస్ట్ చేసి తీసుకుని వెళ్లిన మహిళా పోలీసులు



బెంగళూరు, మే 31 (ప్రభాత ఉదయం): పలువురు మహిళలపై లైంగిక దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు బెంగళూరు కోర్టు కస్టడీ విధించింది. జూన్ 6 వరకు సిట్ కస్టడీకి అప్పగిస్తూ ఆదేశాలు ఇచ్చింది. అశ్లీల వీడియోల కేసులో ప్రధాన నిందితుడైన ప్రజ్వల్ తన నియోజకవర్గం హాసనలో ఎన్నిక ముగియగానే విదేశాలకు వెళ్లిపోయారు. దాంతో అతడిని స్వదేశానికి రప్పించేందుకు పోలీసులు ముమ్మర ప్రయత్నాలు చేశారు. స్వదేశానికి వచ్చి విచారణకు సహకరించాలని జేడీఎస్ పెద్దలు దేవెగౌడ, కుమారస్వామి హెచ్చరించిన నేపథ్యంలో.. జర్మనీ నుంచి బెంగళూరు ఎయిర్‌పోర్టుకు వచ్చిన అతడిని సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తర్వాత వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం బెంగళూరులోని కోర్టు ముందు హాజరుపర్చారు. పోలీసులు 14 రోజుల కస్టడీ కోరగా.. ప్రస్తుతం కోర్టు అతడికి ఏడు రోజుల కస్టడీ విధించింది. ఇదిలాఉంటే.. అతడిని అరెస్టు చేసిన సిబ్బంది అంతా మహిళలే ..మిగతా 2లో




## జూన్ 7, 8న ప్రపంచ
# వరి సదస్సు
### దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా సదస్సు
### తాజ్‌కృష్ణా హెూటల్‌లో సదస్సు నిర్వహణ
### వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి

2

# దేశవ్యాప్తంగా మండుతున్న ఎండలు

### నాగ్‌పూర్‌లో అత్యధికంగా 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
### వడదెబ్బకు దేశవ్యాప్తంగా 54మంది మృతి



నాగ్‌పూర్, మే 31 (ప్రభాత ఉదయం): దేశవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలతో సూర్యుడు తన ప్రతాపం చూపిస్తున్నాడు. మొన్నటికి మొన్న దేశ రాజధాని దిల్లీలో అత్యధికంగా 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన సంగతి తెలిసిందే. ఆ ఉష్ణోగ్రతను దాటి ఇప్పుడు మహారాష్ట్రలోని నాగ్‌పూర్ లో ఏకంగా 56 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నాగ్‌పూర్‌లో భారత వాతావరణ విభాగం నాలుగు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్స్‌ను ఏర్పాటుచేసింది. ఇందులో రెండింట ..మిగతా 2లో

# జూన్ 7, 8న ప్రపంచ వరి సదస్సు

## దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా సదస్సు
## తాజ్‌కృష్ణా హెూటల్‌లో సదస్సు నిర్వహణ
## వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడి



హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్ కేంద్రంగా ప్రపంచ వరి సదస్సును జూన్ 7, 8వ తేదీల్లో తాజ్ కృష్ణా హెూటల్‌లో నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ (ఫిలిఫైన్స్) సహకారంతో నిర్వహిస్తున్న ఈ సదస్సులో 28 దేశాల నుంచి దాదాపు 500 మంది వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యాపారులు, అనుబంధ రంగాల ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. వివిధ దేశాల నుంచి వరి శాస్త్రవేత్తలు ఈ వరి సదస్సులో పాల్గొనే అవకాశం ఉందని ఆయన వెల్లడించారు. ప్రపంచ వరి సదస్సుకు సన్నాహాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయన్నారు. ఈ సదస్సులో వరి రకాల ప్రదర్శనతో పాటు రాష్ట్రానికి సంబంధించి వివిధ ఉత్పత్తుల లభ్యతపై వ్యవసాయశాఖ ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందిస్తున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడించారు.భారతదేశంలోనే తొలిసారిగా ప్రపంచ వరి సదస్సు-2024కు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ సదస్సు బియ్యం ఎగుమతులను ప్రోత్సహించడం, భారతదేశం, తెలంగాణ నుంచి బియ్యం రకాలను ప్రదర్శించడం, విజ్ఞాన వేదికను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది ఇంటర్నేషనల్ కమోడిటీ ఇన్స్టిట్యూట్ భాగస్వామ్యంతో జరుగుతుంది.

## శ్రీవారిని దర్శించుకున్న
# అమిత్ షా దంపతులు




తిరుమల, మే 31 (ప్రభాత ఉదయం): మరో నాలుగు రోజుల్లో ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాజకీయ ప్రముఖులంతా దైవ దర్శనం చేసుకుంటున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా.. తన సతీమణి సోనాల్ షాతో కలిసి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. మహాద్వారం గుండా ఆలయంలోకి ప్రవేశించిన అమిత్ షా దంపతులు.. శ్రీవారి అభిషేకసేవలో పాల్గొన్నారు. అమిత్ షా దంపతులకు ఆలయ పండితులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. వారికి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. గత కొద్ది రోజులుగా అమిత్ షా విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. కశ్మీర్ నుంచి తమిళనాడు వరకూ పర్యటించిన ఆయన ఎన్నికల ప్రచారం ముగియడంతో తిరుమల శ్రీవారి సన్నిధిలో గడపాలని నిర్ణయించుకున్నారు. ఎన్నికల తుది విడత ప్రచారం ముగియడంతో గురువారం సాయంత్రం 6.15 గంటలకు అమిత్ షా దంపతులు రేణిగుంటకు చేరుకున్నారు. అక్కడి నుంచి రోడ్డు మార్గంలో తిరుమలకు చేరుకున్నారు. రాత్రికి వకుళామాత అతిథిగృహంలో బస చేశారు. శుక్రవారం ఉదయం శ్రీవారిని దర్శించున్నారు. మధ్యాహ్నం తిరుమల నుంచి తిరిగి ఢిల్లీకి వెళ్లనున్నారు. ఎన్నికల ఫలితాలకు ముందు అమిత్ షా శ్రీవారిని దర్శించుకోవటానికి రావటం ప్రాధాన్యత సంతరించుకుంది.

# దేశవ్యాప్తంగా మండుతున్న ఎండలు

మొదటి పేజీ తరువాయి...

గురువారం అసాధారణ ఉష్ణోగ్రతలు చూపించాయి. సోనేగావ్‌లోని ఏడబ్ల్యూఎస్ స్టేషన్‌లో 54 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదవగా.. ఉత్తర అంబాజరీ రోడ్డులోని ఐఎండీ కేంద్రంలో రికార్డు స్థాయిలో 56 డిగ్రీలు నమోదైంది. మిగతా రెండు స్టేషన్లలో 44 డిగ్రీల ఎండలు ఉన్నట్లు రికార్డయ్యింది. ఇటీవల దిల్లీలోని ముంగేష్‌పుర్‌లో 52.9 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైన సంగతి తెలిసిందే. దిల్లీ చరిత్రలో ఇదే అత్యధికం కావడంతో వాతావరణ శాఖ స్పందిందించి. ఆ వాతావరణ స్టేషన్‌లోని సెన్సార్ సరిగా పనిచేస్తుందో, లేదో తనిఖీ చేస్తున్నట్లు తెలిపింది. ఈ పరిణామాల వేళ ఇప్పుడు నాగ్‌పుర్‌లో రికార్డు స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదవడం మరోసారి చర్చకు దారితీసింది. ఇక్కడా సెన్సార్ పనితీరుపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే దీనిపై అధికారులు స్పందించాల్సి ఉంది. మరోవైపు తీవ్రమైన ఎండలు, వడగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. ఇప్పటికే వడదెబ్బ కారణంగా దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో 54 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా బిహార్‌లో 32 మంది మృతి చెందగా.. ఒడిశాలో 10, ఝార్ఖండ్‌లో 5, రాజస్థాన్‌లో ఐదుగురు, ఉత్తరప్రదేశ్‌లో ఒకరు, దిల్లీలో ఒకరు మరణించారు. రానున్న రెండు రోజుల్లో యూపీ, దిల్లీ, చండీగఢ్, హరియాణాలోని పలు ప్రాంతాల్లో దుమ్ము తుపాను వచ్చే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. వడగాలులు తీవ్రంగా ఉన్నందున దేశంలో జాతీయ ఎమ్జగ్గ÷న్సీని విధించే అవకాశాలను పరిశీలించాలని రాజస్థాన్ హైకోర్టు కేంద్రానికి సూచించింది. మరోవైపు, దేశంలోకి నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం కాస్త ఊరటనిచ్చే విషయం. గురువారం కేరళ తీరాన్ని తాకిన ఈ రుతుపవనాలు.. ప్రస్తుతం దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాల్లో విస్తరిస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇవి మిగతా ప్రాంతాలకు విస్తరించే అవకాశముంది. దీంతో శనివారం నుంచి వడగాలుల తీవ్రత కాస్త తగ్గొచ్చని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# నేడు విద్యుత్తు లేని ప్రాంతాలు



రాజేంద్రనగర్, మే 31 (ప్రభాత ఉదయం) శివరాంపల్లి విద్యుత్తు సెక్షన్ పరిధిలోని డ్రీమ్ వ్యాలీ విద్యుత్ ఫిల్టర్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి 1:00 వరకు, భవాని కాలనీ లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ హరినాథ చారి తెలిపారు.

### శంషాబాద్ లో...

శంషాబాద్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని సుల్తాన్పల్లి విద్యుత్తు పీడన పరిధిలో శనివారం ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, నక్కూడా విద్యుత్ ఫీడర్ పరిధిలో ప్రాంతాలైన సుల్తాన్ పల్లి కె.వి దొడ్డి బ్యూటీ గ్రీన్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, నర్కూడ అమ్మపల్లి చౌదర్ గూడా సిరిసిరి మక్త ప్రాంతాలలో సరఫరా నిలిపి వేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ షేక్ భాషా తెలిపారు.

### షాపూర్ విద్యుత్ సెక్షన్ పరిధిలో...

వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల విద్యుత్ ఫీడర్ , కాచారం విద్యుత్ ఫీడర్ పరిధిలో శనివారం మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 5:00 వరకు, మల్కారం విద్యుత్ ఫ్రీడర్ పరిధిలో కాచారం, వర్ధమాన్ కాలేజ్, మల్కారాం విలేజ్ ప్రాంతాలలో ఉదయం 10 గంటల నుండి రెండు గంటల వరకు, మధ్యాహ్నం రెండున్నర నుండి సాయంత్రం 5 వరకు వరకు చెట్ల కొమ్మలను తొలగించటానికి విద్యుత్ సరఫరా నిలిపిస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ రెడ్డి తెలిపారు.

### ఇబ్రహీం బాగ్ సెక్షన్లో...

ఇబ్రహీం బాగ్ విద్యుత్తు సెక్షన్ పరిధిలో శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు లక్ష్మీ నగర్ అంజలి గార్డెన్ ఎల్ఐసి కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం రెండు నుండి సాయంత్రం నాలుగున్నర వరకు ఫ్రెండ్స్ కాలనీ,పోకర్ వాడ, తానాష నగర్, హుడా కాలనీ, పీజీ కాలేజ్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు డోలార్ హిల్స్, తిరుమల హెల్స్ నగర్ పీజీ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు శిక్షణ అసిస్టెంట్ ఇంజనీర్ జ్ఞానేశ్వర్ తెలిపారు విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

### గగన్ పహాడ్ లో...

గగన్ పహాడ్ విద్యుత్ సెక్షన్ పరిధిలోని ఇందిరాగాంధీ హౌసింగ్ సొసైటీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలో గల ప్రాంతాలైన పద్మశాలి పురం, మధువన్ కాలనీ, ఆప్కో కాలనీ, భాయ్ కాలనీ ప్రాంతాలలో శనివారం ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, మీనాక్షి కెమికల్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మీనాక్షి కెమికల్స్, మెట్రో హిల్స్, సుమో ఫుడ్స్, ప్రాంతాలలో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు సెక్షన్ అసిస్టెంట్ ఇంజనీర్ జుబేదుద్దీన్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.



# అట్టహాసంగా దశాబ్ది వేడుకల ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

ఆవిష్కరిస్తారని సీఎస్ చెప్పారు. ట్యాంక్‌బండ్‌పై 5వేల మందితో ఎ÷-లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నామని ప్రజలంతా ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొనాలని సీఎస్ కోరారు. శనివారం సాయంత్రం 5 గంట నుంచి ప్రజలను ట్యాంక్ బండ్‌కు అనుమతిస్తారని తెలిపారు. వేడుకలకు భారీగా ఏర్పాట్లు చేశామని, ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఫైర్‌వర్క్స్, కార్నివాల్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కొత్తగా నియామక పత్రాలు తీసుకున్న వారితో ఓ కార్యక్రమానికి ప్లాన్ చేసినట్లు సీఎస్ శాంతి కుమారి తెలిపారు.



# ప్రజ్వల్ రేవణ్ణకు ఆరు రోజుల సిట్ కస్టడీ

మొదటి పేజీ తరువాయి...

కావడం గమనార్హం. ఎంపీ పదవిని, పలుకుబడిని అడ్డంపెట్టుకొని మహిళలపై బెదిరింపులకు పాల్పడ్డాడు. అందుకే అతడిని అరెస్టు చేసే అధికారం కూడా ఆ మహిళలకే ఉందనే సందేశాన్ని ఇవ్వాలని అనుకున్నాం అని సిట్ అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. అశ్లీల వీడియోల కేసులో అరెస్ట్ అయిన ప్రజ్వల్ రేవణ్ణకి ఆరు రోజుల పాటు పోలీస్ కస్టడీలో ఉండనున్నారు. జూన్ 6వ తేదీ వరకూ ఆయనను కస్టడీలో ఉంచేందుకు అనుమతి లభించింది. జర్మనీ నుంచి వచ్చిన రేవణ్ణని బెంగళూరులోని కెంపెగౌడ ఎయిర్‌పోర్ట్‌లోనే సిట్ పోలీసులు అరెస్ట్ చేశారు. అర్ధరాత్రి 12.45 గంటలకు ముగ్గురు మహిళా పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మహిళా పోలీసులతో ప్రజ్వల్ రేవణ్ణని అరెస్ట్ చేయించడంపై ప్రశంసలు వెల్లువెత్తాయి. కర్ణాటక మహిళా పోలీసులు రాష్ట్రంలోని మహిళలందరికీ రక్షణ కల్పిస్తామన్న సంకేతాలిచ్చారంటూ కొందరు పొగడ్తలు కురిపించారు. ప్రజ్వల్‌ని అరెస్ట్ చేసిన వెంటనే మెడికల్ చెకప్‌కి తీసుకెళ్లారు. ఆ తరవాత ఆయనను కోర్టులో ప్రవేశపెట్టారు. 14 రోజుల పాటు కస్టడీలో ఉంచేందుకు అనుమతినివ్వాలని పోలీసులు కోర్టుని కోరారు. ఒక్కరోజు కస్టడీలో ఉంచితే చాలంటూ ప్రజ్వల్ తరఫున న్యాయవాది వాదించారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు చివరకు ఆరు రోజుల పాటు కస్టడీకి అనుమతినిచ్చింది.



# వేలాదిమంది బలిదానాలకు కాంగ్రెస్సే కారణం

## సోనియా ముమ్మాటికీ బలిదేవత అన్న కెటిఆర్

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విటర్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. తెలంగాణలో వేలాది మంది అమరులు అయ్యింది ఎవరి వల్ల? అమరులస్తూపం నిర్మించాల్సి వచ్చింది ఎవరివల్ల? 1952 లోనే ఉమ్మడి రాష్ట్రం వద్దని, హైదరాబాద్ స్టేట్ ప్రత్యేక రాష్ట్రంగానే ఉండాలని పోరాటం చేస్తున్న విద్యార్థులపై సిటీ కాలేజీ వద్ద కాల్పులు జరిపి ఆరుగురిని బలిగొన్నది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం కాదా? 1969-71 తొలిదశ ఉద్యమంలో 370 మంది తెలంగాణ బిడ్డల్ని కాల్చి చంపింది ఎవరు? కాంగ్రెస్ ప్రభుత్వం‘ అని పేర్కొన్నారు. 1971 పార్లమెంట్ ఎన్నికల్లో 11 సీట్లలో తెలంగాణ ప్రజాసమితి పార్టీని గెలిపిస్తే ఆ పార్టీని మాయం చేసింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని కేటీఆర్ అన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా ప్రజాస్వామికంగా, తమ ఆకాంక్షను వ్యక్తం చేస్తే, తెలంగాణను తుంగలో తొక్కింది కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. 2004లో మాట ఇచ్చి, పదేళ్లు తాత్సారం చేసి వందలాది తెలంగాణ బిడ్డలు ఆత్మ బలిదానం చేసుకునే దుస్థితికి కారణం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమేనని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పినట్టు, వేలాది తెలంగాణ బిడ్డలను చంపిన బలిదేవత ఎవరని కేటీఆర్ ప్రశ్నించారు.



# లోక్‌సభ ఎగ్జిట్ పోల్స్ చర్చల్లో పాల్గొనొద్దు

## ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం

న్యూఢిల్లీ, మే 31 (ప్రభాత ఉదయం): లోక్‌సభ ఎన్నికలు 2024 చివరి దశకు చేరుకున్నాయి. రేపు జరిగే చివరిదైన ఏడో దశలో ముగియనున్నాయి. గత రెండు నెలలుగా సాగిన సుదీర్ఘ ప్రక్రియ భారతదేశంలో ఎవరు అధికారం చేపట్టబోతున్నారో తేల్చనుంది. ఎగ్జిట్ పోల్స్‌లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి, ప్రతిపక్షాల ఇండియా కూటమిలో ఎవరు అధికారం చేపట్టబోతున్నారనే విషయంపై కాస్త స్పష్టత ఇచ్చే అవకాశం ఉంది. రేపు సాయంత్రం 5 గంటల తర్వాత దేశంలో ప్రముఖ సంస్థల ఎగ్జిట్ పోల్స్ విడుదల కాబోతున్నాయి.ఇదిలా ఉంటే ఎగ్జిట్ పోల్స్‌పై కాంగ్రెస్ పార్టీ సంచలన నిర్ణయం తీసుకుంది. టెలివిజన్ ఛానెళ్లలో లోక్‌సభ ఎగ్జిట్ పోల్ చర్చల్లో పాల్గొనకూడదని కాంగ్రెస్ నిర్ణయించుకుంది. టీఆర్పీల కోసం ఊగాహానాల్లో మునిగిపోకూడదని తెలిపింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి, మీడియా విభాగం చైర్‌పర్సన్ పవన్ ఖేరా మాట్లాడుతూ.. ఓటర్లు తమ ఓటు హక్కుని వినియోగించుకున్నారని, వారి తీర్పు ఖాయమైందని చెప్పారు. ‘‘జూన్ 4న ఫలితాలు వెలువడనున్నాయి. దానికి ముందు, %ు్ౖరా% కోసం ఊహాగానాలు మరియు స్లగ్‌ఫెస్ట్‌లో మునిగిపోవడానికి మాకు ఎటువంటి కారణం కనిపించడం లేదు. భారత జాతీయ కాంగ్రెస్ ఎగ్జిట్ పోల్స్‌పై చర్చలలో పాల్గొనదు. ఏదైనా చర్చ యొక్క ఉద్దేశ్యం ప్రజలకు తెలియజేయడమే. మేము జూన్ 4 నుండి చర్చలలో సంతోషంగా పాల్గొంటాము’’ అని పవన్ ఖేరా ఓ ప్రకటనలో తెలియజేశారు. పార్టీలో సంప్రదింపుల అనంతరం ఈ నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.



# కెసిఆర్‌తో వేణుగోపాల్ భేటీ

## దశాబ్ది ఉత్సవాలకు ఆహ్వానం అందచేత

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): మాజీ సీఎం కెసిఆర్‌ను ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ కలిశారు. బంజారాహిల్స్ లోని కేసీఆర్ నివాసానికి వెళ్లిన వేణుగోపాల్..జూన్ 2 జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో పాల్గొనాలని ప్రభుత్వం తరపున ఆహ్వానించారు. సిఎం రేవంత్ ఆదేశాలతో వేణుగోపాల్ వెళ్లి ఆహ్వాన పత్రికను అందచేశారు. ఉత్సవాల్లో పాల్గొనాలని విన్నవించారు. కాగా తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం అన్ని ఏర్పాటు చేస్తోంది. ప్రభుత్వ సలహాదారు వేణుగోపాల్ మాట్లాడుతూ.. తెలంగాణ అవరణలో కేసీఆర్ కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో పాల్గొనాలని ప్రభుత్వం తరపున ఆహ్వాన లేఖను కేసీఆర్‌కు అందజేశామని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకలకు తెలంగాణ ఉద్యమ కారులను కూడా సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానం పంపారు. గురువారం (మే 30) సచివాలయంలో వివిధ పార్టీల నేతలు, ప్రముఖులు, ఉద్యమకారులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి.. రాష్ట్ర అవతరణ వేడుకలు, రాష్ట్రగీతం,రాజముద్రపై చర్చించారు. రాష్ట్రఅవతరణ వేడుకల్లోనే రాష్ట్ర గీతం విడుదల చేయాలని నిర్ణయించారు. రాష్ట్ర రాజముద్రపై ఇంకా చర్చలు జరుపుతున్నందున ఆవిష్కరణను వాయిదా వేశారు.

# జూనియర్ కాలేజీలకు ముగిసిన సెలవులు

## నేటినుంచి ఇంటర్ తరగుతలు పునఃప్రారంభం

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం): వేసవి సెలవులు ముగియడంతో జూన్ 1 నుంచి జూనియర్ కాలేజీలు ప్రారంభం కానున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో 2024-25 విద్యాసంవత్సరానికిగాను జూన్ 1 నుంచి ఇంటర్ తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి వార్షిక అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. వేసవి సెలవుల నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీలకు మార్చి 31 నుంచి సెలవులు ప్రకటించిన సంగతి తెలిసిందే. మే 31తో సెలవులు ముగియనున్నాయి. దీంతో శనివారం నుంచి జూనియర్ కాలేజీల్లో ఇంటర్ ఫస్ట్ ఇయర్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు తరగతులు పునఃప్రారంభం కానున్నాయి. జూనియర్ కాలేజీల పునఃప్రారంభ తేదీ: జూన్ 1గా నిర్ణయించారు. దసరా సెలవులు అక్టోబర్ 10 నుంచి 13 వరకు ఉంటాయి. ఆసరా అనంతరం అక్టోబర్ 13 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. హాఫ్ ఇయర్ పరీక్షలు: నవంబర్ 18 నుంచి 23 వరకు జరుగుతాయి. సంక్రాంతి సెలవులు జనవరి 11, 2025 నుంచి జనవరి 16 వరకు ఇస్తారు. సంక్రాంతి సెలవుల అనంతరం జనవరి 17 నుంచి తరగతులు ప్రారంభం అవుతాయి. ప్రీ ఫైనల్ పరీక్షలు వచ్చే జనవరి 20 నుంచి 25 వరకు కొనసాగుతాయి. ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి మొదటి వారంలో, థియరీ పరీక్షలు మార్చి మొదటి వారంలో ప్రారంభం అవుతాయి. 2024-25 విద్యా సంవత్సరానికి చివరి పని దినం మార్చి 29గా నిర్ణయించారు. వేసవి సెలవులు మార్చి 30 నుంచి జూన్ 1, 2025 వరకు కొనసాగుతాయి. ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు మే చివరి వారంలో ఉంటాయి.



# వికారాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి డి. సుధారాణి ఉద్యోగ విరమణ


డి. సుధారాణి ఉద్యోగ విరమణ సందర్భంగా ఆమెను సన్మానిస్తున్న వికారాబాద్ జిల్లా అధికారులు


వికారాబాద్ జిల్లాలో ఉద్యోగ విరమణ పొందిన డి. సుధారాణి, తదితరులు

## సన్మానించి వీడ్కోలు పలికిన జిల్లా అధికారులు

బుద్వేల్, మే31(ప్రభాత ఉదయం) : వికారాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణిగా పనిచేస్తున్న బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీకి చెందిన కరుణాకర్ రెడ్డి సతీమణి డి సుధారాణి శుక్రవారం ఉద్యోగ విరమణ చేశారు. 1993లో కర్నూలు జిల్లా పత్తికుంట లో ఐసిడిఎస్ సూపర్వైజర్ గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన సుధారాణి అంచెలంచెలుగా ఎదిగి వికారాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారిణి స్థాయికి ఎదిగారు. 1993 నుంచి 1995 వరకు ఆమె ఐసిడిఎస్ సూపర్వైజర్ గా కొనసాగారు. పత్తికుంట, అమన్ గల్ ప్రాంతాలలో పని చేశారు. 1996లో మహబూబ్ నగర్ సర్వ మండలం ఎంపీడీవో గా పదోన్నతి పొందారు. ఆ తర్వాత 2002 - 2004 వరకు చిన్న చింత కుంట మండలం, 2004 - 07 వరకు అణ్వాడ మండలం, 2007 నుంచి 2013 వరకు షాద్ నగర్ మండలం లో ఎంపీడీవో గా విధులు నిర్వహించారు. అనంతరం కొత్త కోట కు బదిలీపై వెళ్లారు. అక్కడ నుంచి ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ని బంటారం, పూడూర్ మండలం లో విధులు నిర్వహించారు.

### వరంగల్ రూరల్ డిప్యూటీ సీఈవో గా...

2019 లో వరంగల్ రూరల్ డిప్యూటీ సీఈవో గా పదోన్నతిపై వెళ్లారు. అక్కడ నుంచి ఆమె వికారాబాద్ కు జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిగా బదిలీ అయి వచ్చారు.

### అందరితో కలిసిమెలిసి ఉండే సుధారాణి :

వికారాబాద్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారినిగా పనిచేసిన డి సుధారాణి జిల్లాలో అందరితో కలిసిమెలిసి ఉండేవారని పలువురు గుర్తు చేసుకున్నారు . జిల్లాకు చెందిన అధికారులు వినయ్, జ్యోతి తదితరులు మాట్లాడుతూ, జిల్లాలో అందరితో కలుపుగోలుగా ఉంటూ విధులు నిర్వహించిన డి సుధారాణి శేష జీవితం ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్నారు. శాలువా, పూలమాలలు, మెమెంటోలతో సుధా రాణి ని ఘనంగా సన్మానించారు.



# లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ముగ్గురు ఇంజినీర్లు, సర్వేయర్

రాజేంద్రనగర్,మే 31(ప్రభాత ఉదయం) భవన నిర్మాణానికి లంచం డిమాండ్ చేస్తూ పట్టుబడిన నీటిపారుదల శాఖకు చెందిన ముగ్గురు ఇంజినీర్లు,సర్వేయర్‌ను ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు.వివరాల్లోకి వెళ్తే..రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ నెక్నాంపూర్‌లో భవన నిర్మాణానికి ఎల్‌వోసీ కోసం ఉపేంద్రనాథ్ రెడ్డి నుంచి లచం డిమాండ్ చేశారు.సదరు వ్యక్తి నుంచి రూ.2.50 లక్షలకు అధికారులు ఒప్పందం చేసుకున్నారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.వారి సూచనల మేరకు ముందుగా ఒప్పందం మేరకు 1.50 లక్షలు నగదు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భన్సీలాల్,అసిస్టెంట్ ఇంజినీర్స్ కార్తీక్,నిఖేష్‌కుమార్‌తో పాటు సర్వేయర్ గణేష్‌ను అరెస్ట్ చేశారు.

# నేడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు

బుద్వేల్, మే31(ప్రభాత ఉదయం): జూన్ 1వ తేదీన ఉదయం 10:30 గంటలకు రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల ఆడిటోరియంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను నిర్వహించనున్నట్లు తెలంగాణ అగ్రికల్చర్ సైంటిస్ట్ అసోసియేషన్ (టాసా) అధ్యక్షుడు డాక్టర్ బి విద్యాసాగర్ ఓ ప్రకటనలో తెలిపారు. టాసా, ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం నాన్ టీచింగ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఉత్సవాలలో ప్రొఫెసర్ హర గోపాల్, వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ పి రఘురామిరెడ్డి, ప్రొఫెసర్ కోదండరాం , విశ్రాంత ఐ ఏ ఎస్ అధికారి ఆకునూరి మురళి, ప్రముఖ జర్నలిస్టు పాశం యాదగిరి, ప్రజా గాయకులు గద్దర్ కుమార్తె జీవీ వెన్నెల, టీఎన్జీవోస్ నగర అధ్యక్షుడు ఎస్ ఎం హుస్సేనీ ముజీబ్ తదితరులు హాజరౌతారని తెలిపారు.


జి శ్రీనివాస రావు కు స్వాగతం పలుకుతున్న ఐసీఎం అధికారులు

# సహకార సంస్థల బలోపేతానికి కృషి

బుద్వేల్, మే31(ప్రభాత ఉదయం): రాజేంద్రనగర్ లోని ఇన్స్టిట్యూట్ ఆఫ్ కోపరేటివ్ మేనేజ్ మెంట్ (ఐసీఎం) ఆవరణలో శుక్రవారం జరిగిన ప్రోగ్రాం అడ్వైజరీ కమిటీ సమావేశానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ సొసైటీస్ అడిషనల్ రిజిస్ట్రార్ జి. శ్రీనివాసరావు మాట్లాడుతూ, సహకార సంస్థల్లో సభ్యుల భాగస్వామ్యాన్ని సంస్థల ఆర్థిక బలోపేతం కావడానికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు ఉండాలన్నారు. కాలానుగుణంగా అందుబాటులో ఉన్న సాంకేతికతను ఉపయోగించుకోవాలని కోరారు. జవాబుదారితనం , పారదర్శకత, సహకార స్ఫూర్తి కలిగిన అంశాలు మాత్రమే సహకార రంగం యొక్క బలోపేతానికి దోహదపడతాయని అభిప్రాయపడ్డారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోని సహకార సంఘాలు భారత ప్రభుత్వం ద్వారా అమలు కాబడుతున్న పథకాల ద్వారా ఆర్థిక వనరులను పెంపుందించుకోవాలని సూచించారు. పూర్తి కంప్యూటరీకరణ జరగాలని తద్వారా సభ్యులకు పారదర్శకత తో కూడిన సేవలు అందించడం సులభం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల అధికారులు, ఇఫ్కో అధికారులు, మహేష్ కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్స్ డిపార్టుమెంటు అధికారులు పాల్గొన్నారు. ఐసీఎం డైరెక్టర్ డాక్టర్ గణేశన్ మెంబెర్ కన్వీనర్ గా సంస్థ చేపట్టిన కార్యక్రమాలు ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో పాల్గొన్న నేషనల్ ఫిషరీస్ డెవలప్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వాహక అధికారి డాక్టర్ బి కే బెహరా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రెండు తెలుగు రాష్ట్రాల్లో మత్స్య సహకార సంఘాల అభివృద్ధికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు, నూతన కార్మిక సహకార సంఘాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ఐసీఎం నేషనల్ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎస్ ఎల్ ఎన్ టీ శ్రీనివాస్ ఈ సంవత్సరం లో సహకార రంగంలో చేపట్టబోయే శిక్షణ కార్యక్రమాల గురించి వివరించారు.

# వారణాసి విశ్వనాథుని దర్శించుకున్న బీజేపీ నాయకులు



బుద్వేల్, మే31(ప్రభాత ఉదయం):పవిత్రమైన కాశీ నగరం లో ఉన్నా విశ్వనాథ్ సాయంకాల స్పర్శ దర్శన్ ను తెలంగాణ బీజేపీ నాయకులు చేసుకున్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ నేతృత్వం లో యువమోర్చా తెలంగాణ రాష్ట్ర నాయకులు బొక్క బాల్ రెడ్డి, మక్తల్ ఇతర ప్రాంతాల బీజేపీ నాయకులు కాశీ విశ్వనాథుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా బొక్క బాల్ రెడ్డి మాట్లాడుతూ, కాశీ శివలింగం స్పర్శ దర్శన తన పూర్వ జన్మ సుకృతం అని, ఆలయ పరిసరాలు సర్వాంగ సుందరంగా చేసారని అన్నారు. తెలంగాణ ప్రజలు ఎల్లప్పుడు సుఖ సంతోషాలతో ఉండాలని ప్రార్థించినట్టు చెప్పారు. దర్శనం తర్వాత బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అద్వర్యంలో అభిషేకం నిర్వహించారు. అలయ మహంత్ రాజన్ భూషణ్ త్రిపాఠి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు.

# పొగ త్రాగడం వలన ఆరోగ్యానికి హానికరం

## అరంఘర్ చౌరస్తాలో ప్రపంచ పొగాకు నియంత్రణ దినోత్సవ ర్యాలీ... జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్ రావు





రాజేంద్రనగర్,మే31(ప్రభాత ఉదయం) ప్రపంచ పొగాకు నియంత్ర ణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం రాజేంద్రనగర్ సర్కిల్ అరంఘర్ చౌరస్తాలో జిల్లా డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్ రావు ఆధ్వ ర్యంలో పొగాకు విరమణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భం గా సిగరెట్టు,ఇతర పొగాకు ఉత్పత్తుల వినియోగం వల్ల కలిగే దష్ప్రభావా లపై డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్ రావు అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రపంచ ఆరోగ్య సంస్థ 1987లో ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం ఏర్పాటు చేసి పొగాకు వలన సం భవించే వ్యాధులపై వివరించడం జరిగిందని చెప్పారు.పొగాకు తీసుకోవడం వలన వాటిలో ఉండే రసాయనాలు వలన మెదడు గుండె ఊపిరితిత్తులు రక్తప్రసరణ తగ్గుతుందని అన్నారు.దీంతోపాటు నరాల బలహీనత కలగ చేస్తుందని వివరించారు.ప్రజలు మంచి ఆహారపు అల వాట్లను అలవర్చు కోవాలన్నారు.పొగ త్రాగడం వలన ఆరోగ్యానికి హానిక రమని మీరు కాలుస్తున్నది సిగరెట్టు కాదని మీ జీవితాన్ని అని ప్రజలకు తెలియపరచాలని సిబ్బందిని కోరారు.ఈ కార్యక్రమం లో డాక్టర్లు రాకేష్, రేఖ,వందన, ఫిరోజుద్దీన్,స్వాతి,చేతన్,సంగీత,సిహెచ్ఓ సిరాజుద్దీన్, హెచ్ ఇఓ కేశవ్,హెచ్ ఎస్ శివకుమార్, సురేష్,వైద్య అధికారులు, సూపర్‌వైజర్లు,హెల్త్ అసిస్టెంట్లు,ఆశా కార్యకర్తలు పిహెచ్సి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి 10 సంవత్సరాలు

## పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు అధ్యాపకులు.. విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి వైస్ చాన్సలర్ లను నియమించాలి




తెలంగాణ సాధన కోసం పోరాడుతామని విద్యార్థులు, ఉద్యోగులు , అధ్యాపకులు, శాస్త్రవేత్తలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రజా గాయకుడు గద్దర్ (పాత చిత్రం)




తెలంగాణ సాధన కోసం రాజేంద్రనగర్ పశువైద్య విశ్వవిద్యాలయం, వ్యవసాయ విశ్వవిద్యాలయం లలో జరిగిన నిరసనలు (పాత చిత్రం)

బుద్వేల్, మే31(ప్రభాత ఉదయం) : తెలంగాణ రాష్ట్ర సాధన దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటున్న సందర్భంలో తెలంగాణ సాధన కోసం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయం, పశు వైద్య విశ్వవిద్యాలయం, ఉద్యాన విశ్వవిద్యాలయాలలో జరిగిన పోరాటాలు, ఉద్యమాలు , నిరసనలను విద్యార్థి, అధ్యాపక, ఉద్యోగ వర్గాలు గుర్తు చేసుకున్నారు. తెలంగాణ సాధన కోసం పోరాడిన పోరాటానికి ఫలితాలు దక్కాయా అని అంచనాలు వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక పరిస్థితులు మారాయ... అలాగే ఉన్నాయా ...అనే విషయంపై చర్చిస్తే పది సంవత్సరాలు కావస్తున్నా, ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు కనిపిస్తున్నదని వాపోయారు.

### తెలంగాణ సాధన కోసం రాజేంద్రనగర్ లో పోరాడిన ముఖ్యులు :

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో అధ్యాపకుల తరుపున డాక్టర్ జలపతి రావు, డాక్టర్ దేవేందర్ రెడ్డి, డాక్టర్ బి విద్యాసాగర్ , డాక్టర్ ఎం గోవర్ధన్ లు ముందుండి పోరాడగా, ఉద్యోగుల తరఫున ఎం శ్రీనివాస్ యాదవ్ , సామ అమృత్ రెడ్డి , ఎం నర్సింగరావు , ఎం. రాజు, ఎస్ జయరామ్, ఎండి షర్ఫుద్దీన్, సుదర్శన్, పోతురాజు యాదయ్య, చెంచు రామయ్య తదితరులు ముందుండి పని చేశారు. విద్యార్థుల తరపున డాక్టర్ సాయికుమార్ , డాక్టర్ సంపత్ , డాక్టర్ సంతోష్, డాక్టర్ కాటం శ్రీధర్, డాక్టర్ సల్లా సౌజన్య తదితరులు ముందు వరుసలో నిలిచి పోరాడారు.

### తెలంగాణ వచ్చినా నేటికీ విశ్వవిద్యాలయాలకు పాలకమండళ్లు లేవు:

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా నేటికీ వ్యవసాయ, ఉద్యాన, పశువైద్య విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి పాలకమండళ్లు లేకపోవడం బాధాకరం . వైస్ చాన్సలర్ లను నియమించిన ప్రభుత్వం పూర్తిస్థాయి పాలకమండళ్లు, వర్సిటీల ఉన్నతాధికారులను నియమించకపోవడం పట్ల తెలంగాణ వచ్చిన పరిస్థితి ఇంతేనా.... అనే విమర్శలు వినిపించాయి.

### పూర్తిస్థాయి పాలకమండళ్లు వేసి , వైస్ చాన్సలర్ లతో పాటు ఉన్నతాధికారులను నియమించాలి : డాక్టర్ కాటం శ్రీధర్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం , పీవీ నరసింహారావు తెలంగాణ రాష్ట్ర పశువైద్య విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం లకు పూర్తిస్థాయి పాలకమండళ్లను వేయాలి. ఈ మూడు విశ్వవిద్యాలయాలకు అర్హులైన వైస్ చాన్సలర్ లను, ఉన్నతాధికారులను నియమించి రాష్ట్ర ప్రజలకు, రైతాంగానికి మేలు చేసే విధంగా నిర్ణయాలు తీసుకోవాలి . ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక చొరవ తీసుకొని న్యాయం చేయాలి.


డాక్టర్ కాటం శ్రీధర్

# విత్తనాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు






గోదాం భవన పరిస్థితిని పరిశీలిస్తున్న కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదన కలెక్టర్

## జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

కొత్త కోట,మే31(ప్రభాత ఉదయం) వర్షాకాలం సాగుకు అవసరమైన నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు డీలర్ల దగ్గర అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందనవసరం లేదని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం వనపర్తి జిల్లా కొత్తకోట మండలకేంద్రంలోని మన గ్రోమోర్, కేంద్రంలోని అగ్రి రైతు సేవ కేంద్రం, జై కిసాన్ దుకాణాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ దుకాణాల్లో విత్తనాలు, ఎరువుల నిల్వలు, అమ్ముడు అయిన వాటి రికార్డులను పరిశీలించారు.ఎక్కువగా ఏ బ్రాండ్ విత్తనాలకు డిమాండ్ ఉంది అని అడిగి తెలుసుకున్నారు.జిల్లాలో వర్షాకాలం పత్తి సాగుకు సరిపడా నాణ్యమైన పత్తి, వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు.జిల్లాకు 14,350 పత్తి విత్తనాల పాకెట్స్ రాగా, అందులో ఇప్పటివరకు కేవలం 2,512 అమ్ముడయ్యాయని తెలిపారు.విత్తనాలకు సంబంధించి ఎక్కడైనా కొరత ఉంటే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ హెల్ప్ లైన్ నెంబర్ 08545 233525 కి కాల్ చేయమని సూచించారు. కంట్రోల్ రూమ్ లో స్టాక్ పోసిషన్ వివరాలు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని జిల్లా అధికారులకు సూచించారు.విత్తనాల విషయంలో రైతులను మోసం చేసే ఘటనలు చోటుచేసుకోకుండా మండలాల వారీగా తనిఖీ వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ అధికారులతో బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆయా బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి నాసిరకం విత్తనాలు అమ్మే వారిని గుర్తించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.ఎవరైనా నాసిరకం విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.లేబుల్, పాకింగ్ లేని విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డీలర్లను హెచ్చరించారు. ఫర్టిలైజర్స్ కు సంబందించి సరిపడా అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రభుత్వ బడుల్లో మరమ్మత్తులను పరిశీలించారు.ప్రభుత్వ బడుల్లో పిల్లలకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం కింద మరమ్మత్తు పనులు వేగంగా జరుగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఆత్మకూరు మండలకేంద్రంలోని వడ్డెగేరి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, జడ్పీ హెచ్ఎస్ ఉర్దూ పాఠశాల ను సందర్శించారు.బడుల్లో మరమ్మత్తు పనులు వేగంగా పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు.పనుల నిర్వహణలో ఎక్కడా అలసత్వానికి తావివ్వకూడదని అధికారులకు సూచించారు.తాగునీటి వసతి, వంట గది, మరుగుదొడ్లు సహా అన్ని పక్కాగా ఉండేలా మరమ్మతులకు చర్యలు తీసుకోవాలన్నారు.పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి డి చంద్రశేఖర్, కొత్తకోట ఏడిఏ దామోదర్, ఆత్మకూరు తహసీల్దార్ రాజు, ఎం.ఈ.ఓ భాస్కర్, ఎం.పీ.ఓ నర్సింగ్ రావు, ఎం.పీ.డి.ఓ సుజాత, ఏ.ఈ.ఓ మహేశ్వరి, ఇంజనీరింగ్ సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.



# ఏసీబీకి చిక్కిన విద్యుత్ శాఖ అధికారులు

వనపర్తి,మే 31(ప్రభాత ఉదయం) లంచం తీసుకుంటూ విద్యుత్ శాఖ అధికారులు ఏసీబీ అధికారులకు పట్టుబడిన సంఘటన శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలో జరిగింది.ఇందుకు సంబంధించి ఏసీబీ అధికారులు విడుదల చేసిన పత్రికా ప్రకటన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. కొత్తకోటలో సీఎంఆర్ రెస్టారెంట్ ఆవరణలో విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్,స్తంభాలు,తదితరాలకు సంబంధించిన కాంట్రాక్టు పనులను అధికారులు ప్రవీణ్ కుమార్ కు అప్పగించారు.పనులు పూర్తి చేసిన తర్వాత రూ.2,11,421 ప్రవీణ్ కుమార్ కు విద్యుత్ శాఖ ద్వారా బిల్లు రావలసి ఉంది.ఈ బిల్లులను మంజూరు చేయాలి అంటే తమకు లంచం ఇవ్వాలి అని అధికారులు డిమాండ్ చేశారు.ఎంతగా చెప్పిన బిల్లు మంజూరు చేయకపోవడంతో..అతను ఏసీబీ అధికారులను ఆశ్రయించారు.ఈ మేరకు శుక్రవారం ఏసీబీ అధికారులు వనపర్తికి చేరుకొని ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారము సంబంధిత అధికారులకు డబ్బులను ప్రవీణ్ కుమార్ ద్వారా పంపించారు.అధికారులు ఆ డబ్బులను తీసుకున్న వెంటనే ఏసీబీ అధికారులు రంగ ప్రవేశం చేసుకొని విద్యుత్ శాఖ అధికారుల నుండి డబ్బులను స్వాధీన పరుచుకున్నారు.వనపర్తి విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.నాగేంద్ర కుమార్,డివిజనల్ అసిస్టెంట్ ఇంజనీర్ (టెక్నికల్), డివిజనల్ ఇంజనీర్ (ఆపరేషన్స్) ఎం.నరేంద్ర కుమార్ ను అదుపులోకి తీసుకున్నారు.సాయంత్రం నుండి రాత్రి వరకు ఏసీబీ అధికారులు విద్యుత్ శాఖ కార్యాలయంలో ఉండి పూర్తి ఆధారాలతో విద్యుత్ శాఖ అధికారులను అదుపులోకి తీసుకోవడం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశం మారింది.మహబూబ్ నగర్ ఏసీబీ డీఎస్పీ బీఎస్ కృష్ణ గౌడ్,ఇన్స్పెక్టర్లు సయ్యద్ అబ్దుల్ ఖాదర్ జిలాని,లింగస్వామి ఇద్దరు ఫిర్యాదు దారులతో కలిసి దాడులు నిర్వహించారు.



మహిళా కుట్టు శిక్షణకేంద్రంలో యూనిఫాములను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శశాంక్

# విద్యార్థుల దుస్తులను నాణ్యతతో త్వరగా అందించాలి

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్

### చిలుకూరులో సందర్శించిన కలెక్టర్ జిల్లా కలెక్టర్

మొయినాబాద్, మే 31 (ప్రభాత ఉదయం) పాఠశాల ప్రారంభం కంటే ముందే విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం ద్వారా అందజేస్తున్న దుస్తులను నాణ్యతతో అందించాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని చిలుకూరు గ్రామంలో గల గ్రామీణ పేదరిక నిర్మూలన సమస్త జిల్లా గ్రామీణ అభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో కొనసాగుతున్న చిలుకూరులోని మహిళా శక్తి కుట్టు కేంద్రాన్నిహాజిల్లా కలెక్టర్ శశాంక సందర్శించి పరిశీలించారు ఈ సందర్భంగా కుట్టు శిక్షణ కేంద్రంలో ఉన్న మహిళలతో ఆయనహాఈ సందర్భంగా కలెక్టర్ శశాంక్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం పాఠశాల యూనిఫామ్ ను పాఠశాల ప్రారంభించక ముందే సిద్ధంగా ఉండాలని ఆయన తెలిపారు ఆయన సందర్శించిన సమయంలో మహిళా సమైక్య అధ్యక్షుడు రవీందర్, గ్రామ కార్యదర్శి , వెంకటేష్, కుట్టు శిక్షణ మహిళలు తదితరులు పాల్గొన్నారు .

## పదవి విరమణ చేసిన గోల్కొండ ఏడిఈ

# వెంకటేశ్వర్లకు ఘనంగా సన్మానం




గోల్కొండ ఏ డి ఈ వెంకటేశ్వర్లు పదవీ విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డి ఈ ఫరహత్ అలీ




ఏడిఈ వెంకటేశ్వర్లు పదవి విరమణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఈ శ్యాంసుందర్ రెడ్డి

మెహిదీపట్నం, మే31(ప్రభాత ఉదయం) మెహదీపట్నం విద్యుత్ డివిజన్ పరిధిలోని గోల్కొండ సబ్ డివిజన్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ గా పనిచేసిన వెంకటేశ్వర్లు శుక్రవారం పదవి విరమణ చేశారు. పదవి విరమణ చేసిన వెంకటేశ్వర్లు డి ఈ లు సి శ్యాంసుందర్ రెడ్డి, జి శ్రీనివాసరెడ్డి, ఫరహాత్ అలీ లు ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విధినిర్వణలో వెంకటేశ్వర్లు చేసిన సేవలను కొనియాడారు. వెంకటేశ్వర్లు శేష జీవితం ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ లు నరసింహారెడ్డి, మల్లేష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మొయినాబాదులో ఓ పట్టి లేజర్ షాపులో విత్తనాలను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ శశాంకా

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ శశాంకా

మొయినాబాద్ మే 31 (ప్రభాత ఉదయం) రైతులకు ఫర్టిలైజర్ అమ్ముతున్న యజమానులు నకిలీ విత్తనాలు అమ్ముతూ కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శశాంకా ఉన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాలను సందర్శించి అమ్ముతున్న సీడ్స్ విత్తనాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో లూజుగా అమ్మితే చర్యలు తప్పవని అన్నారు అన్నారు పత్తి విత్తనాల స్టాక్ రిజిస్టర్లు , బిల్ బుక్ లను ఆయన పరిశీలించారు, డీలర్లు అందరూ అవసరమైన వరి పత్తి మక్కజొన్న కందులు అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచాలని అన్నారు రంగారెడ్డి జిల్లాలో అన్ని రకాల విత్తనాలకు ఇలాంటి కొడత లేదని రైతుహా ఆందోళన చెందవలసిన అవసరం లేదని పేర్కొన్నారు కలెక్టర్ సందర్శించడంతో జిల్లా వ్యవసాయ అధికారి గీతారెడ్డి మండల వ్యవసాధికారి రాగమ్మ మండల తహసీల్దార్ గౌతమ్ కుమారులు పాల్గొన్నారు .

# టెస్కాబ్ చైర్మన్ పదవికి కొండూరి రవీందర్ రావు రాజీనామా

హైదరాబాద్, మే 31 (ప్రభాత ఉదయం) తెలంగాణలో మరో కీలక పరిణామం జరిగింది. టెస్కాబ్ ఛైర్మన్ పదవికి కొండూరి రవీందర్ రావు రాజీనామా చేశారు. రాజీనామా చేసిన అనంతరం రవీందర్‌రావు మీడియాతో మాట్లాడుతూ.. సహకార సంఘంలోని కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరడం వల్ల తాను పదవిలో కొనసాగలేనని చెప్పుకొచ్చారు. ఇన్ని రోజులుగా తనకు అండగా ఉన్నవారికి ధన్యావాదాలు తెలిపారు. సహకార సంఘంలో కొంత మంది ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారని.. ఇంకా ఈ పదవిలో కొనసాగలేనని.. అందుకే రాజీనామా చేస్తున్నానని ఆయన వెల్లడించారు.కొండూరి రవీందర్ రావు మాట్లాడుతూ.. "2015లో రాష్ట్ర సహకార బ్యాంకు ఆవిర్భావం జరిగింది. రాష్ట్ర సహకార బ్యాంకులో డైరెక్టర్లు పార్టీ మారారు. విశ్వాసం కోల్పోయిన చోట వుండవద్దని నేను నిర్ణయం తీసుకున్నాను. ఛైర్మన్‌గా నేను, వైస్ ఛైర్మన్ మహేందర్ రెడ్డి పదవులకు రాజీనామా చేస్తున్నాం. గత తొమ్మిది సంవత్సరాలుగా సహకార వ్యవస్థలో ప్రగతి జరిగింది. రాష్ట్ర సహకార బ్యాంకు అధ్యక్షుడుగా నేను తొమ్మిది సంవత్సరాలుగా వున్నాను. తెలంగాణ సహకార వ్యవస్థను అన్ని రాష్ట్రాలు అనుసరించాలని నీతి ఆయోగ్ చెప్పింది. తెలంగాణ రాష్ట్ర సహకార బ్యాంకుకు అనేక అవార్డులు వచ్చాయి. ఈ ప్రభుత్వం విధానాలు అందరికి బాగుండేలా వుండాలి. సహకార వ్యవస్థలో మేము రిటైర్డ్ అధికారులను పెట్టలేదు. నేను నా ఇష్టం వచ్చినట్లు పదవులు ఎవరికి ఇవ్వలేదు వాణీ బాల అంశం బ్యాంకుకు సంబంధం లేదు." అని ఆయన వెల్లడించారు.



# పట్టుబడ్డ కుషాయిగూడ సీఐ, ఎస్సై

కుషాయిగూడ, మే 31(ప్రభాత ఉదయం) హైదరాబాద్ నగరంలోని కుషాయిగూడ సీఐ వీరాస్వామి,ఎస్సై షఫీ ఏసీబీకి చిక్కారు.ఒక కేసుకు సంబంధించి రూ.3 లక్షలు తీసుకుంటుండగా వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.భూవివాదానికి సంబంధించిన ఓ కేసు సెటిల్‌మెంట్ చేయడానికి కుషాయిగూడ ఎస్సై,సీఐ లంచం డిమాండ్ చేశారు. దీంతో బాధితులు ఏసీబీని ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు పక్కా ప్లాన్ వేసుకున్నారు.ఈ క్రమంలో కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేపట్టారు. రూ.3 లక్షలు లంచం తీసుకుంటుండగా సీఐ వీరాస్వామి,ఎస్సై షఫీ,ఓ కానిస్టేబుల్ ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు.ముగ్గుర్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు స్టేషన్‌లోనే విచారిస్తున్నారు. దాదాపు రెండు గంటలుగా కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌లో ఏసీబీ సోదాలు కొనసాగాయి.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: KOTLA CHANDRA KANTH. "RNI. Title- Code: TELTEL12231**. Cell: 9705231654.